మీ గళం.. మా కలం...

# నమస్తే హైదరాబాద్

తెలుగు దిన పత్రిక

www.namasthehyderabad.in



విలేకరులు కావలెను

నిత్యనూతనంగా వెలువడుతూ విశేష ప్రజాధరణ పొందుతున్న నమస్తే హైదరాబాద్ తెలుగు దినపత్రికకు తెలంగాణ రాష్ట్రం లోని అన్ని జిల్లా, మండల కేంద్రాలలో విలేకరులు కావలెను

సీనియర్‌లకు ప్రాధాన్యం కొత్తవారికి అవకాశం

Ph: 9912580066



రంగా రెడ్డి సంపుటి : 13 సంచిక :98 ఎడిటర్: గొడిశాల సోమయ్య బుధవారం 04-09-2024 పేజీలు :4 వెల : 2రూ


## ఆక్రమణల వల్లే ఖమ్మంకు ఈ పరిస్థితి..



**నమస్తే హైదరాబాద్ :** ఖమ్మం: నిన్న మొన్నటివరకు సుందరీకరణకు మారుపేరుగా ఉన్న ఖమ్మం (%ఖష్త్రుఎఖఎ%) నగరం ఒక్కరాత్రిలోనే మురికి కూపంగా మారింది. రెండు తెలుగురాష్ట్రాల రాకపోకలకు కేంద్రబిందువుగా ఉన్న జిల్లా కేంద్రం ఒక్కరోజు కురిసిన వర్షానికే జలదిగ్బంధం అయింది. వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటిస్తూ రెండ్రోజులుగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బిజీబిజీగా గడుపుతున్నారు. ఖమ్మంకు ఈ పరిస్థితి ఎందుకొచ్చింది..? భారీ వరదలకు, ఇంతటి బీభత్సానికి కారణాలేంటి..? అనే దానిపై రివ్యూ చేసిన రేవంత్.. మీడియాతో చిట్ చాట్‌లో సంచలన విషయాలు వెల్లడించారు. ఆక్రమణల వల్లే ఖమ్మంలో భారీగా వరదలు వచ్చాయని సీఎం స్పష్టం చేశారు. ఆక్రమించిన స్థలంలోనే మాజీ మంత్రి పువ్వాడ ఆస్పత్రి కట్టారన్నారు. పువ్వాడ ఆక్రమణలపై హరీష్‌రావు స్పందించాలన్నారు. 75 ఏళ్లలో ఎన్నడూ లేని విధంగా 42 సెం.మీ వర్షం పడిందన్నారు. మున్నేరు రిటైనింగ్ వాల్ ఎత్తు ఇంకా పెంచొచ్చా..? పెంపునకు ఛాన్స్ ఉందా..? అనే దానిపై ఇంజనీర్లతో చర్చించి నిర్ణయం తీసుకుంటామన్నారు. ప్రభుత్వం ముందు చూపు వల్లే ప్రాణ నష్టం తగ్గిందని మీడియాకు వెల్లడించారు. నగరంలో ఎక్కడెక్కడ ఆక్రమణలు జరిగాయో సర్వే ఆఫ్ ఇండియా మ్యాప్స్ ద్వారా గుర్తించి వాటిని తొలగిస్తామని చెప్పుకొచ్చారు



# మానవత్వం చాటుకున్న తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగులు

- వరద బాధితుల సహాయార్థం భారీగా రూ.130 కోట్ల విరాళం
- సహాయనిధిలో జమచేసిన పత్రాలు ముఖ్యమంత్రికి అందజేత

**నమస్తే హైదరాబాద్ :** భారీ వర్షాలు, వరదల కారణంగా సర్వం కోల్పోయిన కుటుంబాలను ఆదుకోవడంలో ప్రభుత్వానికి అండగా నిలుస్తూ తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగులంతా ఉదారత చాటుకున్నారు. వరద బాధితుల కోసం ఉద్యోగులంతా కలిసి తమ ఒకరోజు మూల వేతనం రూ.130 కోట్లను ముఖ్యమంత్రి సహాయ నిధికి విరాళంగా ఇచ్చారు.

తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగుల జేఏసీ నాయకులు ఈరోజు మహబూబాబాద్ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారిని కలిసి ఈ మేరకు సతకాలతో కూడిన అంగీకార పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు ఉద్యోగులందరినీ అభినందించారు. "వరద బాధితుల కోసం తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగులు ఒకరోజు మూలవేతనాన్ని అందించడం వారి మానవత్వానికి ఒక ప్రతీక. మనస్పూర్తిగా వారిని అభినందిస్తున్నాను. త్వరలోనే మీ ఉద్యోగ జేఏసీలతో సచివాలయంలో ప్రత్యేకంగా సమావేశమవుతాను" అని సీఎం తెలిపారు.

తెలంగాణ ప్రజలు విపత్తులో ఉన్న సమయంలో ఉద్యోగులంతా కలిసి సీఎం సహాయ నిధికి రూ.130 కోట్లు విరాళం ఇవ్వడం గొప్ప విషయమని మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి గారు అన్నారు. ఉద్యోగులు అందరికీ మంత్రి గారు ధన్యవాదాలు తెలిపారు.

## శభాష్ పోలీసన్న..




**నమస్తే హైదరాబాద్ :** మహబూబాబాద్, ఖమ్మం జిల్లాలో భారీ వర్షాలతో వరదలు పొటెత్తాయి. దీంతో అధికారులు, పోలీసులు పగలు రాత్రి అని తేడా లేకుండా సహాయక చర్యల్లో పాల్గొంటున్నారు. ప్రజలకు అవసరమైన సహాయం చేస్తూ.. వారిని సురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్నారు.. ఈ క్రమంలో మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలం సీతారాం తండాలో వరదల్లో చిక్కుకున్న 40 కుటుంబాలను పోలీసులు కాపాడారు.. వారిని సకాలంలో రక్షించి సురక్షిత ప్రాంతాలకు తరలించారు.. అంతేకాకుండా.. చాలా మందికి ఆహారం సమకూర్చారు.. దీంతో మహబూబాబాద్ జిల్లాలోని పోలీస్ అధికారులను రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ రేవంత్ రెడ్డి సన్మానించి ప్రశంసించారు. మహబూబాబాద్ లో పర్యటించిన సీఎం రేవంత్ రెడ్డి.. అధికారులను అభినందించారుసీతారాం తండాలో వరదల్లో చిక్కుకున్న వారిని ప్రజలను ఒడ్డుకు చేర్చడంలో కీలక భూమిక నిర్వహించిన మహబూబాబాద్ జిల్లాలోని సిరోల్ ఎస్.ఐ సిహెచ్ నగేష్ ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభినందించారు.. ఈ సందర్భంగా శాలువా కప్పి సన్మానించారు. సహాయక చర్యల్లో ప్రధాన పాత్ర వహించిన పోలీసులను రేవంత్ రెడ్డి ప్రశంసించారు. 2లో

## ఆ 51 గ్రామాలకు మహర్దశ



**నమస్తే హైదరాబాద్ :** హైదరాబాద్ ఔటర్ రింగ్ రోడ్డు పరిధిలోని 51 గ్రామాలను సమీపంలోని ఉన్న మున్సిపాలిటీల్లో విలీనం చేస్తూ ప్రభుత్వం మంగళవారం ఆర్డినెన్స్ జారీ చేసింది. ఒక్కో మున్సిపాలిటీలో ఒకటి నుంచి ఆరు వరకు గ్రామాలను విలీనం చేస్తూ ఉత్తర్వులు ఇచ్చింది. రంగారెడ్డి, మేడ్చల్ మల్కాజ్‌గిరి, సంగారెడ్డి జిల్లాల్లోని గ్రామాలను విలీనం చేస్తూ నిర్ణయం తీసుకున్నది. శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్, 2లో

## వరద బాధితులకు కేంద్ర సాయం.



**నమస్తే హైదరాబాద్ :** హైదరాబాద్: వరదల్లో చనిపోయిన వారికి కేంద్ర ప్రభుత్వం నుంచి రూ. 3లక్షలు వస్తాయని కేంద్రమంత్రి, బీజేపీ తెలంగాణ అధ్యక్షుడు కిషన్ రెడ్డి హామీ ఇచ్చారు. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించిన రూ. 5లక్షల్లో కేంద్రం ఇచ్చే రూ. 3లక్షలు కలుపుకొని ఇస్తారా? లేదా? రాష్ట్ర ప్రభుత్వమే రూ. 5లక్షలు ఇస్తోందా? అనే విషయంపై క్లారిటీ లేదని కిషన్ రెడ్డి అన్నారు. ఈరోజు (మంగళవారం) బీజేపీ కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కిషన్ రెడ్డి మాట్లాడుతూ... ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న వారికి.. వారం రోజుల కంటే ఎక్కువ రోజులు ఉంటే రూ. 16వేలు, వారం లోపుల ఆస్పత్రిలో ఉంటే రూ. 4 వేలను ఆస్పత్రి ఖర్చులకు కేంద్రం ఇస్తుందని కిషన్ రెడ్డి స్పష్టం చేశారు.

## ఇక వారికి కౌంట్‌డౌన్ షురూ!

**నమస్తే హైదరాబాద్ :** తెలంగాణలో భారీ వర్షాల వల్ల వరదలు సృష్టించిన బీభత్సతంతో పలు ప్రాంతాలు అతలాకుతలమయ్యాయి. కాగా.. వరద ప్రభావిత ప్రాంతాల్లో సీఎం రేవంత్ రెడ్డి పర్యటిస్తున్నారు. నిన్న ఖమ్మం, సూర్యపేట జిల్లాల్లో పర్యటించి వరద బాధితులకు భరోసా ఇవ్వగా.. ఈరోజు మహబూబాబాద్ జిల్లాలో పర్యటించారు. మహబూబాబాద్ చేరుకున్న సీఎం రేవంత్ రెడ్డి సీతారాం తండా, పురుషోత్తమయ్యగూడెం ప్రాంతాల్లో జరిగిన నష్టాన్ని వీక్షించారు. వరద బాధితులతో మాట్లాడిన సీఎం రేవంత్.. ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా 2లో

## 'మీ రుణం ఎప్పటికీ తీర్చుకోలేను'..



**నమస్తే హైదరాబాద్ :** గత కొన్ని రోజులుగా కురిసిన భారీ వర్షాలతో రెండు తెలుగు రాష్ట్రాలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. పదుల సంఖ్యలో ప్రాణాలు కోల్పోయారు. వేలాది మంది నిరాశ్రయులై రోడ్డున పడ్డారు. ముఖ్యంగా విజయవాడలో వరద ఉధృతి ఇంకా తగ్గలేదు. ఇళ్లన్నీ నీటి దిగ్బంధంలో చిక్కుకున్నాయి. ప్రభుత్వాలు సహాయక చర్యలు చేపడుతున్నా వరద తీవ్రత ఎక్కువగా ఉండడంతో చాలా మంది ఆకలితో అలమటిస్తున్నారు. ఈ నేపథ్యంలో రెండు తెలుగు రాష్ట్రాల్లోని వరద బాధితులను ఆదుకునేందుకు బడా వ్యాపారవేత్తలు, రాజకీయ, సినీ ప్రముఖులు ముందుకు వస్తున్నారు. టాలీవుడ్ నుంచి కూడా ఇప్పటికే ఎన్టీఆర్, విశ్వక్ సేన్, సిద్ధూ జొన్నల గడ్డ, త్రివిక్రమ్ శ్రీనివాస్ 2లో

## వరద నష్టాన్ని త్వరగా అంచనా వేయండి..

**నమస్తే హైదరాబాద్ :** సూర్యాపేట : తెలంగాణలో నాలుగు రోజులుగా భారీ వర్షాలు పడుతున్నాయి. వానలు కుండపోతగా 2లో

# శభాష్ పోలీసన్న..

అనంతరం, వరద నీటితో కేసముద్రం ఇంటికన్నె వద్ద రైల్వే ట్రాక్ కొట్టుకుపోవడంతో కేసముద్రం, మహబూబాబాద్ టౌన్ రైల్వేస్టేషన్ లో రైలు నిలిచిపోయి ప్యాసెంజర్లు ఇబ్బంది పడకుండా తినడానికి ఆహారంతో పాటు వాటర్ బాటిల్స్, బిస్కెట్ పాకెట్స్ సమకూర్చిన సీఐలను ముఖ్యమంత్రి సన్మానించారు. రైల్వే స్టేషన్ లో ఉన్న 5300 మంది ప్రయాణికులను కాజీపేటకు తరలించిన రూరల్ సీఐ సరవయ్య, టౌన్ సీఐ దేవేందర్ లను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సన్మానించారు. డిజిపి ప్రశంసలు..భారీ వర్షాల్లో ఇబ్బందులు పడ్డ బాధితులను ఆదుకునేలా చర్యలు చేపట్టిన మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్ ను, రాష్ట్ర ముఖ్యమంత్రి నుంచి సన్మానం అందుకున్న ఎస్ఐ నగేష్ సిఐలు సర్వయ్య, దేవేందర్ లను డిజిపి డాక్టర్ జితేందర్, శాంతి భద్రతల అడిషనల్ డిజిపి మహేష్ ఎం భగవత్ ప్రశంసించారు. విధి నిర్వహణలో పలువురికి ఆదర్శంగా నిలిచారని వారిని కొనియాడారు.

# ఆ 51 గ్రామాలకు మహర్దశ

సీతక్క, దామోదర రాజనర్సింహ నేతృత్వంలోని కేబినెట్ సబ్ కమిటీ సిఫారుల మేరకు.. గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ఆర్డినెన్స్ జారీ చేశారు. పెద్ద అంబర్‌పేట్ మున్సిపాలిటీలో బాచారం, గౌరెల్లి, కుత్బుల్లాపూర్, తారామతిపేట గ్రామాలు విలీనం అయ్యాయి.శంషాబాద్‌లో బహదుర్‌గూడ, పెద్దగోలికొండ, రషీద్‌గూడ, ఘాన్సీమియంగూడ గ్రామాలు.. నార్సింగిలో మీర్జాగూడ, తుక్కుగూడలో హర్షగూడ గ్రామాలు.. మేడ్చల్ మున్సిపాలిటీలో పూడూర్, రాల్లాపూర్ గ్రామాలను విలీనం చేసింది. దమ్మాయిగూడలో కీసర, యాద్గారపల్లి, అంకిరెడ్డిపల్లి, చిర్యాల్, నర్సంపల్లి, తిమ్మాయిపల్లి గ్రామాలు.. నాగారంలో బోగారం, గొడుంకుంట, కరీంగూడ, రాంపల్లి గ్రామాలు విలీనం అయ్యాయి. పోచారంలో వెంకటాపూర్, ప్రతాపసింగారం, కొర్రెముల్, కాచివానిసింగారం, చౌదరిగూడ గ్రామాలు.. ఘట్‌కేసర్‌లో అంకుషాపూర్, ఔషాపూర్, మధరన్, ఎదులాబాద్, ఘనాపూర్, మర్పల్లిగూడ గ్రామాలు ఉంటాయి.. గుండ్లపోచంపల్లిలో మునీరాబాద్, గౌడవెల్లి. తూంకుంటలో బొమ్మరాసిపేట, శామీర్‌పేట్, బాబాగూడ గ్రామాలు విలీనమయ్యాయి. సంగారెడ్డి జిల్లా తెల్లాపూర్‌లో కర్దనూరు, ముత్తంగి, పోచారం, పాటి, ఘనాపూర్ గ్రామాలు.. అమీన్‌పూర్‌లో ఇలాపూర్, ఇలాపూర్ తండా, పటేల్‌గూడ, దయార, కిష్టారెడ్డిపేట్, సుల్తాన్‌పూర్ గ్రామాలను విలీనం చేస్తూ ఆర్డినెన్స్ జారీ చేసింది.

# 'మీ రుణం ఎప్పటికీ తీర్చుకోలేను'..

తదితర ప్రముఖులు వరద సహాయ నిధికి విరాళాలు ప్రకటించారు. తాజాగా ప్రముఖ సినీ నటుడు నందమూరి బాలకృష్ణ రెండు తెలుగు రాష్ట్రాల్లోని వరద బాధితుల కోసం ముఖ్యమంత్రి సహాయనిధికి రూ.50 లక్షల విరాళం ప్రకటించారు. ఈ మేరకు రెండు రాష్ట్రాలలో మళ్లీ అతి త్వరలోనే సాధారణ పరిస్థితులు నెలకొనాలని ఆ భగవంతుడిని ప్రార్థిస్తున్నానంటూ ఒక భావోద్వేగ ప్రకటనను విడుదల చేశారు బాలయ్య. 50 ఏళ్ళ క్రితం మా నాన్నగారు నా నుదుటిన దిద్దిన తిలకం ఇంకా మెరుస్తూనే ఉంది.. 50 ఏళ్ల నుంచి నా నట ప్రస్థానం సాగుతూనే ఉంది. వెలుగుతూనే ఉంది. తెలుగు భాష ఆశీస్సులతో, తెలుగుజాతి అభిమాన నీరాజనాలతో పెనవేసుకున్న బంధం ఇది.. ఈ రుణం ఎప్పటికీ తీరనిది. ఈ జన్మ మీకోసం.. మీ ఆనందం కోసం. నా ఈ ప్రయాణంలో సహకరించిన అందరికీ కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నాను. ప్రస్తుతం తెలుగు నేలను వరద ముంచెత్తుతోంది. ఈ విపత్కర పరిస్థితులలో బాధాతప్త హృదయంతో ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి సహాయ నిధికి రూ.50 లక్షలు., తెలంగాణ ముఖ్యమంత్రి సహాయ నిధికి రూ.50 లక్షలు నా బాధ్యతగా బాధిత ప్రజల సహాయార్థం విరాళంగా అందిస్తున్నాను. రెండు రాష్ట్రాలలో మళ్ళీ అతి త్వరలోనే సాధారణ పరిస్థితులు నెలకొనాలని ఆ భగవంతుడిని ప్రార్థిస్తున్నాను' అని ఎమోషనల్ అయ్యారు బాలకృష్ణ.

# ఇక వారికి కౌంట్‌డౌన్ షురూ!

ఇచ్చారు. అనంతరం జిల్లాలో వరద నష్టంపై, మహబూబాబాద్ కలెక్టరేట్‌లో అధికారులతో సీఎం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడిన సీఎం రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు.కాగా.. రాష్ట్రంలో ఆక్రమణల వల్లే వరదలు సంభవిస్తున్నాయని సీఎం రేవంత్ రెడ్డి అభిప్రాయపడ్డారు. ఈ క్రమంలోనే.. రాష్ట్రవ్యాప్తంగా చెరువులపై స్పెషల్ డ్రైవ్ నిర్వహించనున్నట్లు వెల్లడించారు. చెరువుల కబ్జాలతోనే ఈ ప్రకృతి వైపరీత్యమని.. చెరువులు, కుంటల కబ్జాలపై చర్యలు తప్పవు అంటూ హెచ్చరించారు. నాలాల ఆక్రమణలను ఉపేక్షించేదిలేదని.. కబ్జాలు, ఆక్రమణలు చేసేవారు ఎంతటివారైనా వదిలేదిలేదంటూ సీఎం రేవంత్ రెడ్డి స్పష్టంచేశారు. ఎవరెన్ని మాట్లాడినా ఆక్రమణలకు ఫుల్‌స్టాప్ పెట్టాల్సిందేనని తెగేసి చెప్పారు.ఇప్పటికే హైడ్రాతో హైదరాబాద్‌లో హడలెత్తిస్తుండగా.. అలాంటి వ్యవస్థనే జిల్లాలకు కూడా విస్తరిస్తామని సీఎం రేవంత్ రెడ్డి వెల్లడించారు. ఎన్ని ఒత్తిళ్లు వచ్చినా హైదరాబాద్‌లో హైడ్రా ముందుకు వెళుతుందని స్పష్టం చేసిన రేవంత్ రెడ్డి.. జిల్లాల్లోనూ అలాంటి వ్యవస్థను ఏర్పాటు చేసుకోవాలని జిల్లాల కలెక్టర్లకు సీఎం రేవంత్ రెడ్డి కీలక ఆదేశాలు జారీ చేశారు. ఆయా జిల్లాల్లో చెరువులు కానీ, నాలాలు కానీ ఆక్రమణలకు గురైన అన్నింటిని గుర్తించాలని రేవంత్ రెడ్డి ఆదేశించారు. కోర్టుల్లో ఏమైనా పెండింగ్ కేసులుంటే.. ప్రత్యేక న్యాయవాదులను నియమించుకుని.. వీలైనంత త్వరగా వాటిని పరిష్కరించుకోవాలని సూచించారు. మహబూబాబాద్ వేదికగా రాష్ట్రంలోని అన్ని జిల్లాల కలెక్టర్లను ఆదేశాలిస్తున్నానంటూ సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు.

# వరద నష్టాన్ని త్వరగా అంచనా వేయండి..

కురుస్తుండటంతో రాష్ట్రంలోని ప్రధాన చెరువులు అన్ని పొంగి ఉధృతంగా ప్రవహిస్తుండటంతో పలు కాలనీలు జలమయం అయ్యాయి. దీంతో ప్రజలు నరకయాతన పడుతున్నారు. తెలంగాణ ప్రభుత్వం సహాయక చర్యలను ముమ్మరం చేసింది. సహాయక చర్యల్లో భాగంగా హుజూర్ నగర్ నియోజకవర్గంలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఈరోజు(మంగళవారం) విస్తృతంగా పర్యటించి బాధితులకు ధైర్యం చెప్పారు.హుజుర్‌నగర్ పట్టణంలోని దద్దనాల చెరువు, బురుగ్గడ్డ గ్రామంలోని నల్ల చెరువును మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సందర్శించారు. చెరువుకింద పొలాలు ఇసుక మేటలతో, రాళ్లు రప్పలతో, మట్టి దిబ్బలతో నిండిపోయిన అంశంపై నష్టం తాలూకు వివరాలు సేకరించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. మఠంపల్లి మండలం చౌటపల్లి ఊర చెరువును మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పరిశీలించారు. మఠంపల్లి మండలంలో వర్షపు ఉధృతికి దెబ్బతిన్న ప్రాంతాల్లో పర్యటించి బాదితులకు అండగా ఉంటామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి హామీ ఇచ్చారు.

# శ్వేతార్కలో ఘనంగా జరిగిన సహస్రవర్తన అభిషేకం

కాజీపేట్ సెప్టెంబర్ 3 (నమస్తే హైదరాబాద్ ) కాజీపేట శ్వేతార్క మూల గణపతి దేవాలయ దివ్య క్షేత్రంలో 2024 గణపతి నవరాత్రి ఉత్సవ కల్యాణోత్సవ వేడుకల్లో భాగంగా ఈరోజు నాలుగు రోజుని పురస్కరించుకొని దేవాలయంలో ఈ రోజున బ్రహ్మశ్రీ వేదమూర్తులు అనంతచార్యులు ,మహేష్ జోషి, మల్లికార్జున జోషి ,అయినవోలు సాయి కృష్ణ శర్మ, అయినవోలు రాధాకృష్ణ శర్మ, వీరి ఆధ్వర్యంలో సహస్రవర్తనని విశేషంగా నిర్వహించారు ఈ సందర్భంగా దేవాలయంలో ఉన్నటువంటి ఉత్సవమూర్తులకు అభిషేకాన్ని నిర్వహించి అనంతరం భక్తులకు కార్యక్రమం గురించి వివరించి భక్తులకు తీర్థ ప్రసాద వితరణ భక్తులందరికీ వేద ఆశీర్వచనాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో దేవాలయ కార్యకర్తలు రమాదేవి సుజాత సరోజ జయమ్మ ఉమాదేవి మంజుల విజయలక్ష్మి రమ రమ్య పాక పవన్ కుమార్ సదానందం తుమ్మ శ్రీనివాస్ అరుణ్ రెడ్డి తదితరులు తదితరులు పాల్గొని అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు



# లక్ష్మాపురం గ్రామంలో రుణమాఫీ కాని రైతుల వివరాలు సేకరిస్తున్న ఏవో కృష్ణకాంత్



నాగారం, నమస్తే హైదరాబాద్: (సెప్టెంబర్ 3) మండల పరిధిలోని లక్ష్మాపురం గ్రామంలో మంగళవారం రెండు లక్షల లోపు ఉండి రుణమాఫీ కానీ రైతుల వివరాలను ఏవో కృష్ణకాంత్ సేకరించారు. రైతుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రేషన్ కార్డు లేని రైతుల కుటుంబ సభ్యుల వివరాలు సేకరించి సెల్ఫీ తీసి మ్యాపింగ్ చేసి ప్రభుత్వానికి పంపడం జరుగుతుందని, అర్హత ఉన్నవాళ్లకు రుణ మాఫి అవుతుందని,రైతుల పేర్లు బ్యాంకులో సరిచూసుకోవాలని రుణ మాఫీ కాని రైతులు సెప్టెంబర్ 7వ తేది వరకు అప్ డేట్ చేసుకోవాలని రైతులకు తెలియచేశారు. రెండు లక్షల పైన ఉన్న రుణ మాఫీ విషయం లో ప్రభుత్వం నిర్ణయం తీసుకోవలసి ఉందని, ప్రభుత్వం నుండి షెడ్యూల్ వచ్చిన తరువాత మళ్ళీ ఏం చేయాలనేది చెబుతామని అన్నారు. ఈ కార్యక్రమం లో ఎఇఒ సాయిరాజ్, రైతులు దేశగాని నర్సయ్య, మల్లెపాక వెంకన్న,సోమయ్య యాకయ్య,గిరి,రామ్మూర్తి,శాగంటి వెంకటేశం, బాలరాజు, గండెల నాగరాజు షేక్ బడేసాబ్, పొదిల సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# హత్యాచారాలను అరికట్టడంలో ప్రభుత్వాలు విఫలం

- **టి.జుడా. రాష్ట్ర చైర్ పర్సన్ డాక్టర్ దుబ్యాల శ్రీనాథ్**
- **కోల్ కత్తా హత్యాచార దోషులను కఠినంగా శిక్షించాలని కేయూ లో విద్యార్థుల భారీ ర్యాలీ**




హనుమకొండ, సెప్టెంబర్ 3 (నమస్తే హైదరాబాద్) దేశంలో వివిధ రాష్ట్రాలలో విద్యార్థినీల పై, స్త్రీలపై జరుగుతున్న అత్యాచారాలు, హత్యలు, వేధింపులను అరికట్టి, స్త్రీలకు రక్షణ కల్పించడంలో ప్రభుత్వాలు పూర్తిగా విఫలమవుతున్నాయని తెలంగాణ జూనియర్ డాక్టర్ల అసోసియేషన్ (టి.జూడా)రాష్ట్ర చైర్మన్ డాక్టర్ దుబ్యాల శ్రీనాథ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం సాయంత్రం కాకతీయ యూనివర్సిటీలో పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలోని కలకత్తాలో గల ఆర్ జి కార్ ఆస్పత్రిలో ట్రైనీ వైద్యురాలీ పై జరిగిన అత్యాచారం, హత్య ఘటన కారకులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ కాకతీయ మెడికల్ కాలేజ్ విద్యార్థులు, కె.యు. విద్యార్థులు భారీ ర్యాలీ నిర్వహించి కే.యు. ఫస్ట్ గేట్ ముందు నిరసన వ్యక్తం చేసి, ఆర్జీ కార్ ఆస్పత్రిలో అత్యాచారం,హత్యకు గురైన మౌమితకు క్రొవత్తులతో నివాళి అర్పించారు. ఈ కార్యక్రమానికి కాకతీయ యూనివర్సిటీ రీసెర్చ్ స్కాలర్స్ అసోసియేషన్ (కుర్సా) అధ్యక్షులు హుస్సేన్ నాయక్, పి.డి.ఎస్.యు. రాష్ట్ర ఉపాధ్యక్షులు బి. నరసింహారావు, డి.ఎస్.ఏ. రాష్ట్ర అధ్యక్షులు శ్రావణ్ కుమార్, పి.డి.ఎస్.యు. కేయూ అధ్యక్షులు మర్రి మహేష్, బిఎస్ఎఫ్ కేయూ ఇన్చార్జి బొట్ల మనోహర్ వివిధ విద్యార్థి సంఘాల నాయకులు సంఘీభావం తెలిపి ర్యాలీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా దుద్యాల శ్రీనాథ్ మాట్లాడుతూ కలకత్తా ఆర్జీ కార్ ఆస్పత్రి ఘటన అమానుషమని, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వాలు పటిష్టమైన చర్యలు చేపట్టి విద్యార్థినులకు, స్త్రీలకు రక్షణ కల్పించాలని కేంద్ర , వివిధ రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. సుప్రీంకోర్టు తీర్పును గౌరవించి ఎంజీఎం లో ప్రజలకు వైద్య సేవలు అందిస్తూనే ,డ్యూటీ ముగించుకున్న తర్వాత సమాజం లోని అన్ని వర్గాల ప్రజలను గత 21 రోజులుగా చైతన్యవంతం చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాకతీయ మెడికల్ కాలేజ్ (కే.ఎం.సి)జూనియర్ డాక్టర్లు డాక్టర్ లోకేష్, డాక్టర్ కశ్యా బ్, డాక్టర్ కావ్య, డాక్టర్ నిఖిల్, డాక్టర్ దివ్య, డాక్టర్ అష్రాఫ్, డాక్టర్ అమిత్, డాక్టర్ భవ్య, డాక్టర్ నవనీత్, కేయూ రీసెర్చ్ స్కాలర్స్ మాదాసి రమేష్, జి.సుమన్, వివిధ విద్యార్థి సంఘాల నాయకులు శివ, అశోక్, తిరుపతి, శ్రీనాథ్, సంగీత ,అనూష తదితరులు పాల్గొన్నారు.

# నల్లగండ్ల సైబర్ ఎన్‌క్లేవ్ లో సమస్యలను పరిష్కరించాలని ఎమ్మెల్యే గాంధీకి వినతి



నమస్తే హైదరాబాద్, శేరిలింగంపల్లి న్యూస్ : గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని నల్లగండ్ల సైబర్ ఎన్‌క్లేవ్ కాలనీ సంఘం ప్రతినిధులు వివేకానంద నగర్ లోని గాంధీని ఆయన నివాసంలో కలిశారు.తమ కాలనీలో సమస్యలు, చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా కాలనీ వసూలు మాట్లాడుతూ నల్లగండ్ల సైబర్ ఎన్‌క్లేవ్ కాలనీలో అంపూర్తిగా మిగిలిపోయిన సీసీ రోడ్డును పూర్తి చేయాలనీ, మంచి నీటి వ్యవస్థను మెరుగుపర్చాలని, వీధి దీపాలను ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే గాంధీని కోరారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ ప్రజా సంక్షేమమే ప్రభుత్వధ్యేయం అని అన్నారు.త్వరలోనే కాలనీలో పర్యటించి కాలనీలో నెలకొన్న సమస్యలను అధికారులతో చర్చించి పరిష్కరించేందుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే గాంధీ కాలనీ వాసులకు హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మంత్రిప్రగడ సత్యనారాయణ ,ప్రభాకర్ మరియు కాలనీ వాసులు రమేష్ బాబు, వెంకయ్య నాయుడు ,హర్షవర్ధన్, ప్రతాప్, జ్యోతి కుమార్, రాంబాబు,శరత్ రత్నాల కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# మియాపూర్ హెచ్ఎంటి స్వర్ణపురి కాలనీలో పర్యటించిన కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్



నమస్తే హైదరాబాద్, శేరిలింగంపల్లి న్యూస్ : మియాపూర్ డివిజన్ లో నెలకొన్న సమస్యలకు శాశ్వత పరిష్కారానికి కృషి చేస్తానని కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ అన్నారు.మంగళవారం డివిజన్ పరిధిలోని హెచ్ఎంటి స్వర్ణపురి కాలనీలో ఆయన కాలనీ వాసులతో కలసి పర్యటించారు. ఈ సందర్భంగా కాలనీలోని సమస్యలను, చేపట్టాసిన అభివృద్ధి పనులను కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ అడిగి తెలుసుకున్నారు. ఎడతెరిపి లేకుండా కురిసిన భారీ వర్షాల కారణంగా హెచ్ఎంటి కాలనీలోని రోడ్లు డ్రైనేజీ లైన్లు దెబ్బతిన్నాయని వెంటనే రోడ్లు డ్రైనేజీ మరమ్మతు పనులను చేపట్టి కాలనీ వాసులకు అందుబాటులోకి తీసుకువస్తామని, ఎమ్మెల్యే ఆరికెపూడి గాంధీ సహకారంతో మియాపూర్ డివిజన్ లో నెలకొన్న అన్ని సమస్యలను దశల వారిగా పరిష్కరిస్తామని కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ తెలిపారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎంటి అసోషియన్ సభ్యులు దేవేందర్ రావు, దశరథ్ రావు, విధ్యానంద చారి ,సురేష్ , రమేష్ చంద్ర , నర్సింగ్ రావు, విరూపక్ష్యయ మరియు కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# కమ్యూనిటీ హాల్ ,పార్కు స్థలానికి శంకుస్థాపన చేసిన మేయర్ ..



బోడుప్పల్ (నమస్తే హైదరాబాద్): మేడ్చల్ నియోజకవర్గం లోని బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 23వ డివిజన్ గాయత్రీ హిల్స్, వాసవి నగర్ కాలనీ లో పార్క్ శంకుస్థాపన చేసి అనంతరం వెస్ట్ జ్యోతి నగర్ కమ్యూనిటీ హాల్ మరియు పార్క్ స్థలానికి శంకుస్థాపన చేసిన బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ తోటకూర అజయ్ యాదవ్ గారు... ఈ కార్యక్రమం లో డిప్యూటీ మేయర్ స్రవంతి కిషోర్ గౌడ్ బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పోగుల నర్సింహా రెడ్డి , మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు,స్థానిక కార్పొరేటర్ రాసల వెంకటేష్ యాదవ్, దానగళ్ల యాదగిరి,కాంగ్రెస్ నాయకులు విశ్వం గుప్తా మరియు కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు

# ఉచిత వైద్య శిబిరం నిర్వహించిన డాక్టర్ వెంకటలక్ష్మి




దేవరుప్పుల ( నమస్తే హైదరాబాద్) దేవరుప్పుల మండలంలోని సీతారాంపురం గ్రామంలోని మండల డాక్టర్ మెడికల్ ఆఫీసర్ పూజ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం గ్రామపంచాయతీ కార్యాలయంలో డాక్టర్ వెంకటలక్ష్మి నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ. సీజన ల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలన్నారు.ఇంటి పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. నీరు నిల్వ ఉన్న ప్రాంతాల్లో దోమలు వృద్ధి చెందుతాయన్నారు . వాటి వల్ల డెంగ్యూ చికెన్ గున్యా యా, మలేరియా టైపాయిడ్ వంటి వ్యాధులు వచ్చే అవకాశాలు ఉంటుందని హెచ్చరించారు. ప్రజలు కాచి చల్లార్చిన నీటిని తాగాలన్నారు . ఇవన్నీ జాగ్రత్త పాటిస్తే రోగాలు రాకుండా ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలోని. ఏఎన్ఎం సరిత, ఆశ వర్కర్ శ్రీలత, ఆశా వర్కర్ ప్రేమలత, హెల్త్ అసిస్టెంట్ రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు

# సబ్ కాంట్రాక్ట్, ప్రభుత్వ ఉద్యోగాల పేరుతో ఘరానా మోసం..

## నిందితుడిపై కేసు నమోదు





నమస్తే హైదరాబాద్ : సబ్ కాంట్రాక్ట్, ప్రభుత్వ ఉద్యోగాల పేరుతో మోసం చేస్తున్న కేటుగాడి ఉదంతం వెలుగులోకి వచ్చింది. సబ్ కాంట్రాక్ట్, సెంట్రల్ గవర్నమెంట్ లో ఉద్యోగాలు పేరుతో నిరుద్యోగులను టార్గెట్ చేసుకున్న హిమాన్షు డింగ్రే అనే వ్యక్తి పలువురిని నిలువునా ముంచేశాడు. సెంట్రల్ గవర్నమెంట్ లో సబ్ కాంట్రాక్టులు, ఉద్యోగాలు ఇప్పిస్తానని చెప్పి రూ. లక్షల్లో మోసం చేశాడు. డైరెక్ట్ గా సెంట్రల్ గవర్నమెంట్ ఉద్యోగాల ఫేక్ జాయినింగ్ లెటర్స్, నకిలీ సంతకాలు పెట్టి మాయలో దింపి లక్షల వసూలు చేస్తున్నాడు ఆ కేటుగాడు. నిందితుడు హిమాన్షు డింగ్రే పై పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేశారు పోలీసులు. బాధితులు శ్రీనివాస్ మూర్తి, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం న్యూడిల్లీ కి చెందిన కేహెచ్ ఇన్ఫ్రాటెక్ ప్రోపరేటర్ హిమాన్షు డింగ్రేకు హైదరాబాద్ లో సుచిత్ర ప్రాంతానికి చెందిన శ్రీనివాస్ మూర్తికి కోన్నేండ్ల కిందట పరిచయం ఏర్పడింది. కేంద్ర సంస్థల్లో ఎలెక్ట్రిక్, మ్యాన్ పవర్ సప్లై ,ఎలెక్ట్రికల్ మీటర్, కేబుల్ వర్క్స్, ఆయుష్మాన్ భారత్ హెల్త్ కార్డుల ప్రాజెక్టులో తనకు కాంట్రాక్ట్ ఉందని, తెలంగాణ, ఏపీలలో కూడా చేయాలంటే తన వద్ద సబ్ కాంట్రాక్ట్ తీసుకుంటే డబ్బులు సంపాదించుకునేందుకు అనువుగా ఉంటుందని నమ్మించాడు. దీంతో కొంపల్లిలోని స్వాగత గ్రాండ్ హోటల్లో హిమాన్షు డింగ్రేకు శ్రీనివాస్ మూర్తి ఇతరులు కలిసి రూ. లక్షలల్లో అప్పగించారు. రోజులు కావస్తున్నా హిమాన్షు తప్పించుకొని తిరుగుతుండడంతో అనుమానం వచ్చి ఆరా తీయగా అతను కొన్ని అనివార్య కారణాల వల్ల కాంట్రాక్ట్ లు ప్రస్తుతం ఇవ్వలేకపోతున్నానని తెలిపాడు. అందుకు శ్రీనివాస్ మూర్తి తాను ఇచ్చిన డబ్బులు తిరిగి ఇవ్వమని అడుగగా డబ్బులు ఇవ్వలేను కానీ కొంత సొమ్ము పెట్టుకుంటే కేంద్ర ప్రభుత్వ సంస్థల్లో ఉద్యోగాలు ఇప్పిస్తానని తెలిపాడు. దాంతో శ్రీనివాస్ మూర్తి తన బంధువుకు ఉద్యోగం ఇప్పించమని కోరగా ఆ బంధువును ఇంటర్వ్యూ పేరిట డిల్లీ తీసుకెళ్ళి ఐఆర్ టీసీ సంస్థలో ఒక అధికారితో కల్పించి ఫేక్ లెటర్ ని ఇప్పించి లక్షల రూ .తీసుకున్నాడ నీ తెలిపారు పోస్టింగ్ ఖరగ్ పూర్ అని చెప్పి అక్కడికి వెళ్ళి జాయిన్ అవ్వమని తెలిపాడు. ఆ బంధువు ఖరగ్ పూరీ వెళ్ళి ఆ లెటర్ చూపించగా అక్కడి అధికారులు అది నకిలిది అని తేల్చారు. దీనితో బిత్తరపోయిన ఆ బంధువు శ్రీనివాస్ మూర్తికి తెలియజేయగా అతను హిమాన్షు డింగ్రేని నిలదీయగా మళ్ళీ ఏదో కట్టుకథ చెప్పి తప్పించుక తిరుగుతున్నాడు. డబ్బుల తిరిగి ఇవ్వమని అడుగగా ఈ రోజు రేపు అంటూ కాలం వెళ్లదీస్తున్నాడనీ విసుగుచెందిన శ్రీనివాస్ మూర్తి తనకు న్యాయం చేయమని పేట్ బషీరాబాద్ పోలీసులను ఆశ్రయించాడు. దాంతో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# రీజినల్ ఆర్గనేషన్ కమీషనర్ గా తెలుగు అమ్మాయి: బక్క లలిత



కాజీపేట సెప్టెంబర్ 3 (నమస్తే హైదరాబాద్)దక్షిణ మధ్య రైల్వే భారత్ స్కౌట్స్ %డ% గైడ్స్ సికింద్రాబాద్ డివిజన్ పరిధిలోని కాజీపేట కు చెందిన బక్క లలిత రీజినల్ ఆర్గనేషన్ కమీషనర్ గా ఎంపికైనారు అందులో భాగంగా ఆరు నెలల శిక్షణ నిమిత్తం తెలంగాణ ట్రైన్ లో ఆమె (%చీనా%) డిల్లి కి బయలుదేరారు

ఈ సందర్భంగా లలిత మాట్లాడుతూ దక్షిణ భారత దేశం నుండి ప్రథమ యువతి గా %=ాజ% గా ఎంపిక కావడం చాలా సంతోషంగా ఉంది అని అన్నారు అలాగే నాకు అన్ని విధాల సహాయ సహకారాలు అందించిన ట్రైనింగ్ కమిషనర్ లకు అర్గనేషన్ కమిషనర్ లకు ప్రతి ఒక్కరికీ పేరు పేరున ధన్యవాదాలు తెలిపారు

లలిత ఆరు నెలల శిక్షణ అనంతరం తను దక్షిణ భారతదేశమునకు (%=ాజ%) గా రావాలని స్కౌట్స్ %డ% గైడ్స్ విద్యార్ధులు కోరుకుంటున్నారు

# ఆసుపత్రి కి వెళ్తూ ఆర్టీసీ బస్సులో మృతి చెందిన మహిళ



నాగారం నమస్తే హైదరాబాద్: (సెప్టెంబర్3) గుండె నొప్పి వస్తుందని ఆసుపత్రికి వెళుతూ ఆర్టీసీ బస్సులో మహిళా మృతి చెందిన సంఘటన జాజిరెడ్డిగూడెం మండలం అర్వపల్లి వద్ద జరిగింది. వివరాలలోకి వెళితే నాగారం మండలం మామిడిపల్లి గ్రామానికి చెందిన జటంగి యాదమ్మ (50) చాతిలో నొప్పి వస్తుందని కుటుంబ సభ్యులకు తెలుపగా వారు హాస్పిటల్ కి తీసుకుని వెళ్లడానికి ఫణిగిరి వద్ద సూర్యాపేటకు వెళ్లే ఆర్టీసీ బస్సు ఎక్కారు. అక్కడి నుండి జాజిరెడ్డిగూడెం మండలం అర్వపల్లి వద్దకు రాగానే గుండెపోటుతో సీట్లోనే మృతి చెందారు. దీంతో కుటుంబ సభ్యుల రోధనలు మిన్నంటాయి. గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

# చెరువులకు గండ్లు.. తెగిన రోడ్లు

నమస్తే హైదరాబాద్ : మూడు రోజులుగా కురిసిన భారీ వర్షాలతో చెరువులు, కుంటలు, వాగుల్లో వరద నీరు భారీగా చేరింది. ఈక్రమంలో ప్రధాన రోడ్లు ధ్వంసమయ్యాయి. కొన్నచోట్ల రోడ్లు అధ్వాన్న స్థితికి చేరాయి. ప్రధాన రోడ్లపై గుంతలు పడి కంకర తేలి ఉండటంతో ప్రయాణికులు నరకయాతన అనుభవిస్తున్నారు. యాలాల మండల పరిధిలోని బాగేపల్లి–తాండూరు ప్రధాన రోడ్డు అధ్వాన స్థితికి చేరింది. పెద్ద గుంతలు ఏర్పడి నీరునిలిచి వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. తాండూరు వెళ్లే మెయిన్‌రోడ్డులో అన్నాసాగర్–కమాల్‌పూర్ గేట్ల మధ్యగల ఆర్అండ్‌బీ రోడ్డు పూర్తిగా ధ్వంసమైంది. అధికారులు రోడ్డు బాగు చేయాలని ప్రజలు, వాహనదారులు కోరుతున్నారు. నవాబుపేట మండలంలోని ప్రధాన రోడ్లు గుంతమయంగా మారాయి. వాహనదారులు, ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఎక్‌మామిడి ప్రధాన రోడ్డుపై ప్రయాణం నరకంగా మారింది. దోమ మండలంలోని ప్రధాన రోడ్లు గుంతలమయంగా మారాయి. మండల కేంద్రంతో పాటు అంతర్గత రోడ్ల దుస్థితి అధ్వానంగా మారింది. దోమ నుంచి ఐనాపూర్‌కు వెళ్లే బీటీ రోడ్డుపై గుంతలతో ప్రయాణికులు, వాహనదారులు ఇబ్బందులకు గురయ్యారు. అదేవిధంగా కొడంగల్–కోస్గి రోడ్డు మార్గంలో కల్వర్టు రోడ్డు తెగిపోవడంతో వరద నీరు భారీగా ప్రవహించింది. కల్వర్టు వద్ద రోడ్డు తెగిపోవడంతో తాండూరు నుంచి మహ బూబ్‌నగర్‌కు రాకపోకలు నిలిచిపోయాయి. కొడంగల్ మండలంలోని పలు గ్రామాల్లో పంట పొలాల్లో నీరు చేరడంతో తీరని నష్టం వాటిల్లింది. కాగా, అధికారుల నిర్లక్ష్యంతో వర్షాలకు చెరువులు, కుంటలు తెగిపోయాయి. బొంరాసపేట్ మండల కేంద్రంలోని పెద్ద చెరువుకు వచ్చే ఏటి కాలువకు రంధ్రం పడటంతో నీరు వృథాగా వెళ్లింది. ఇరిగేషన్ అధికారులకు వివరించినా పట్టించుకోకపోవడంతో జేసీబీ సహాయంతో మరమ్మతులు చేపట్టినట్లు ఆయకట్టు రైతులు తెలిపారు. పోలెపల్లిలో కుంటకు రంధ్ర పడటంతో నీరు వృథాగా వెళ్లింది. దుద్యాలలో కుంటకు రంధ్రం పడటంతో స్థానిక కాంగ్రెస్ నాయకులు మెరుగు వెంకటయ్య జేసీబీ సాయంతో రంధ్రాన్ని మట్టితో పూడ్చి వేయించారు.

# వర్షాలతో పత్తి పంటకు తీరని నష్టం

నమస్తే హైదరాబాద్ : ముసురు వానతో పత్తి పంటలకు తెగులుసోకి వాడిపోతున్నాయని రైతులు ఆందోళన చెందుతున్నారు. పెద్దేముల్ మండలంలో రైతులు పెద్దమొత్తంలో పత్తి పంట సాగుచేశారు. గత మూడురోజులుగా కురిసిన వర్షాలకు పత్తిపంటలు దెబ్బతిన్నాయి. వాడుముఖం పట్టి ఆకులు నేలవైపు వాలుతున్నాయి. రూ.లక్షల్లో పెట్టుబడులు పెట్టి కాయలు కాసే సమయంలో పంట ఇలా వాడిపోవడం ఆందోళన కలిగిస్తుందని రైతులు వాపోతున్నారు. అలాగే షాబాద్ మండలంలోని మల్లారెడ్డిగూడ, ఎర్రోనిగూడ, సీతారాంపూర్, షాబాద్ తదితర గ్రామాల పరిధిలో సుమారు 50 ఎకరాల్లో పత్తి పంట వర్షానికి, నీరు ఎక్కువై నిద్రావస్థకు చేరుకుంటోంది. మల్లారెడ్డిగూడకు చెందిన పలువురి పత్తి పంటలు పూర్తిగా దెబ్బతిన్నాయి. తాండూరు మండలం ఖాంజాపూర్‌లో పత్తి పంట పూతరాలి ఎర్ర బారుతోంది. దాంతో మొక్క కుళ్లిపోతోందని రైతులు వాపోతున్నారు. పత్తికాయలు కూడా రాలిపోతున్నాయి. పెసర పంటలూ దెబ్బతిన్నాయి. రైతులు దిక్కుతోచని స్థితిలో పడిపోయారు.



# తెలంగాణ ఉద్యమకారులను గుర్తించాలి సంగిశెట్టి క్రిస్టఫర్



నమస్తే హైదరాబాద్ : తెలంగాణ ఉద్యమంలో సమైక్య పాలకుల రాక్షస నిర్బంధాన్ని ఎదిరించి తెలంగాణ సాధన కోసం పోరాటం చేసిన ఉద్యమకారులను గుర్తించాలని కోరుతూ మంగళవారం తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఉమ్మడి నల్లగొండ జిల్లా అధ్యక్షులు సంగిశెట్టి క్రిస్టఫర్ ఆధ్వర్యంలో స్థానిక తహశీల్దార్ కే శ్రీనివాస్ రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా పాలనలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించినట్లుగా తెలంగాణ ఉద్యమకారులకు 250 గజాల ఇంటి స్థలాన్ని ఇస్తూ ఇంటి నిర్మాణం చేపట్టాలని, అదేవిధంగా జార?ండ్ రాష్ట్రంలో అమలు చేస్తున్న విధంగా 25 వేల రూపాయల పెన్షన్ అందించి ఆదుకోవాలని ఆయన కోరారు. తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని ఆయన అన్నారు. తెలంగాణ ఉద్యమకారులు కొంతమంది నిర్బంధాలను ఎదిరించి పోరాటం చేసిన వారిలో కొంతమంది పై కేసులు అయ్యాయని అదేవిధంగా కేసులు కాకుండా పోలీస్ బైండోవర్ ఉద్యమాలు చేసిన ఉద్యమకారులను కూడా గుర్తించి ప్రభుత్వం ఆదుకోవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉ ద్యమకారుల పోరం మండల అధ్యక్షులు మారగొని శ్రీనివాస్ గౌడ్, సీనియర్ ఉద్యమకారులు శీలం స్వామి, మహిళా కమిటీ అధ్యక్షురాలు గంధమల్ల మల్లమ్మ, ఐటిపాముల పుష్ప ,మల్లం వెంకటేశం, మంటి రమేష్, మంటి శంకర్, గంగాదారి సత్తయ్య, కదిరేని స్వామి, కన్నెగంటి శ్రీనివాసచారి, పబ్బు లక్ష్మయ్య, మంటి లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

# సరూర్ నగర్-కారుణ్య సేవా సమితిలోని- పిల్లలకు- స్కూల్ బుక్స్-స్టేషనరీ-స్కూల్ బ్యాగ్ లు-లంచ్ బాక్సలు వితరణ చేసిన- హైందవశక్తి




నమస్తే హైదరాబాద్ : 'హైందవశక్తి" తెలంగాణా రాష్ట్ర-సేవా విభాగం వారి ఆధ్వర్యంలో, వ్యవస్థాపక అధ్యక్షులు శేడింబి ప్రసాద్ సారధ్యంలో, తెలంగాణ రాష్ట్రం, రంగారెడ్డి జిల్లా, సరూర్ నగర్ మండలం, చంపాపేట్ లో ఉన్న ""కారుణ్య సేవా సమితి""లోని పిల్లలకు శనివారం నోట్ బుక్స్, స్కూల్ బ్యాగ్, స్టేషనరీ, లంచ్ బాక్స్ లు,వాటర్ బాటిల్స్ మొదలగునవి దాతల సహాయ సహకారాలతో వితరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా మాకు తమ సహాయ సహకారాలు అందించిన దాతలు అందరికీ మన "హైందవశక్తి" ప్రత్యేక కృతజ్ఞతాభి వందనాలు. ఈ కార్యక్రమాన్ని నిర్వహించటంలో కీలక పాత్ర పోషించిన "హైందవశక్తి" ఫుల్ టైమర్ మెండి.స్వప్న ట్రాన్సిలేటర్ మెండి. పంకజ్ కృష్ణ మెండి లక్ష్నేష్ కృష్ణగార్ల కృషి ఎంతైనా అభినందనీయం.


# ప్రాణాలకు తెగించి మరీ వరదలో చిక్కుకున్న గిరిజనలను రక్షించిన పోలీసులు..




నమస్తే హైదరాబాద్ : ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలను వర్షాలు, వరదలు వణికిస్తున్నాయి. అనేక ప్రాంత ప్రజలు వరదల్లో చిక్కుకుని తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. నదీ తీర ప్రాంతలోని ప్రజలు అవస్థలు వర్ణనాతీతం. బాధితుల సహాయార్ధం పోలీసులు సైతం రంగంలోకి దిగారు. తాజాగా డిండీ నది నీటిలో చిక్కుకున్న 10 మంది చెంచు గిరిజనులను రక్షించారు నల్గొండ మరియు నాగర్‌కర్నూల్ జిల్లాల పోలీసులు. నల్గొండ, నాగర్‌కర్నూల్ జిల్లాల పోలీసులు, ఫైర్ డిపార్ట్మెంట్‌తో కలిసి చేపట్టిన రెస్క్యూ ఆపరేషన్ లో పాల్గొన్న పోలీసులను రాష్ట్ర డిజిపి జితేందర్ అభినందించారు. డిండీ మండలంలోని గోనెబోయినపల్లి గ్రామానికి చెందిన 10 మంది చెంచు గిరిజనులను, డిండీ నది పెరుగుతున్న వరద నీటిలో చిక్కుకుపోయిన వారిని విజయవంతంగా రక్షించారు.డిండీ మండలంలోని గోనమోని పల్లి గ్రామానికి చెందిన గిరిజనులు భారీ వర్షాల కారణంగా నీటి మట్టం పెరగడంతో డిండీ కత్వ వద్ద చిక్కుకుపోయారు. ఈ విషయం తెలిసిన అధికారులు రంగంలోకి దిగి చర్యలు చేపట్టారు. మత్స్యకారులు, పడవల సాయంతో.. వరదలో చిక్కుకున్న బాధితులను సురక్షితం ప్రాంతానికి తీసుకుని వచ్చారు.
ప్రాణాలకు తెగించి చేసిన రెస్క్యూ ఆపరేషన్ లో రక్షించబడిన వ్యక్తులు: 1. జల్లా గురువయ్య (70 సంవత్సరాలు) 2. నిరంజమ్మ (60 సంవత్సరాలు), గురువయ్య భార్య 3. జల్లా బయ్యన్న (35 సంవత్సరాలు), గురువయ్య కుమారుడు 4. జల్లా సత్యయ్య (20 సంవత్సరాలు), గురువయ్య కుమారుడు 5. జల్లా చిన్న పాపయ్య (30 సంవత్సరాలు), గురువయ్య కుమారుడు 6. యాదమ్మ (20 సంవత్సరాలు), పాపయ్య భార్య 7. అంజలి (5 సంవత్సరాలు), పాపయ్య కుమార్తె 8. అఖిల (3 సంవత్సరాలు), చిన్న పాపయ్య కుమార్తె 9. శివ (16 సంవత్సరాలు), చిన్న పాపయ్య కుమారుడు 10. ఒక చిన్న బాబుబాధిత కుటుంబాలను సురక్షిత ప్రాంతానికి తరలించి, అవసరమైన వైద్య సహాయం మరియు సహాయక సామగ్రి అందించారు. వర్షాకాలంలో పోలీసులు, ఫైర్ డిపార్ట్మెంట్ బృందాల సామూహిక కృషిపై ప్రశంసల వర్షం కురుస్తోంది. ప్రతి పౌరుడి భద్రత కోసం తమ ప్రాణాలను సైతం లెక్కచేయని అధికారులను ప్రశంసిస్తున్నారు. వర్షాలు, వరదల నేపథ్యంలో జిల్లా యంత్రాంగం తక్కువ మట్టం ఉన్న ప్రాంతాల్లో నివసించే ప్రజలను అప్రమత్తం చేయాలనీ సూచిస్తున్నారు. ఈ తరహా ఘటనలను నివారించడానికి అధికారులు జారీ చేసే అన్ని భద్రతా సూచనలను పాటించాలని సూచించింది. డీజీపీ డాక్టర్ జితేందర్, %ఖూా%., నల్గొండ %ఖా% శరత్ చంద్రపవర్, %ఖూా%., నాగర్‌కర్నూల్ %ఖా% వైభవ్ గైక్వాడ్, %ఖూా%. లీడర్‌షిప్‌ను ప్రశంసించారు. డీజీపీ దేవరకొండ, ఆచంపేట %ఙూాా%, డిండీ,ఆచంపేట %జ×ం% లు చేపట్టిన ధైర్యవంతమైన రెస్క్యూ చర్యలకు కూడా అభినందించారు.

# ఒకేసారి నేల కూలిన 50వేలకుపైగా మహా వృక్షాలు..!


నమస్తే హైదరాబాద్ : తెలంగాణలోని ఉమ్మడి వరంగల్ జిల్లా ఏటూరునాగారం %-% మేడారంలోని అడవుల్లో, అరుదైన సంఘటన చోటు చేసుకుంది. కొన్ని రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు ఆడవి తల్లి వణికిపోయింది. రాత్రికి రాత్రి 50,000 పైగా చెట్లు ఒకే సమయంలో కుప్పకూలిపోయాయి. ఈ సంఘటన తాడిచెర్ల, తామిడేరు ప్రాంతాల మధ్య జరిగింది. ఒకేసారి నేలమట్టమైన 50 వేలకు పైగా చెట్లు దాదాపు 2 కిలోమీటర్ల పరిధిలో విస్తరించాయి. చెట్లు ఒకే మార్గంలో కూలడం పట్ల వాతావరణ శాఖ తోపాటు అటవీశాఖ అధికారులు ఈ సంఘటనపై ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు.ఆగస్టు 31వ తారీఖున సాయంత్రం 5:30 నుండి రాత్రి 7 గంటల మధ్య మేడారం అడవుల్లో ఒక్కసారిగా అలజడి. పెద్ద ఎత్తున గాలి దుమారం. మహావృక్షాలు సైతం చిగురుటాకులా వణికిపోయాయి. ఒకటి కాదు రెండు కాదు ఏకంగా 50వేలకు పైగా వృక్షాలు నేల కూలాయి. ఇదంతా వాతావరణంలో ఏర్పడిన మార్పులే కారణం అంటున్నారు నిపుణులు. ఇదంతా టోర్నడోలు వల్ల జరిగి ఉండవచ్చు అని అధికారులు భావిస్తున్నారు. సాధారణంగా, టోర్నడోలు ఒక స్పష్టమైన మార్గంలో సాగే గాలుల ధాటికి



చెట్లు కూలిపోతాయి. అయితే, ఇలాంటి ప్రతికూల వాతావరణంలో గాలుల వేగం గంటకు 120 కిలోమీటర్ల వరకు ఉండి, అంతే వేగంగా తిరిగినట్లు అనిపించింది. ఈ టోర్నడోలు టెక్నికల్‌గా అనేక కారకాల వల్ల ఏర్పడుతుందనీ, వీటిలో అధిక వేగంతో కూడిన గాలులు, అవీ సంభవించే మార్గంలో అనేక చెట్లు కూలిపోవడం ఒక భాగమని నిపుణులు చెబుతున్నారు. ముఖ్యంగా, ఈ సంఘటన వల్ల పాత చెట్లపై ఎక్కువ ప్రభావం చూపిందని వారు చెప్పారు.వాతావరణ శాఖ, అటవీశాఖ ఈ సంఘటనను మరింత వివరంగా పరిశీలించేందుకు, శాటిలైట్ డేటా తోపాటు ఇతర పరికరాలను ఉపయోగించి ఈ ప్రాంతంలో మరింత అధ్యయనం చేయాలని నిర్ణయించింది.

# మట్టి వినాయకులను పూజిద్దాం పర్యావరణాన్ని కాపాడుదాం

మట్టి వినాయకుల విక్రయ దారుడు కుమ్మరి ఆంజనేయులు


నమస్తే హైదరాబాద్ : మావద్ద సరసమైన ధరలకు మట్టి వినాయకులు లభిస్తాయని మట్టి వినాయకుల విక్రయదారుడు కుమ్మరి ఆంజనేయులు అన్నారు. మంగళవారం మట్టి వినాయకుల విక్రయ దారుడు కుమ్మరి ఆంజనేయులు మాట్లాడుతూ, వికారాబాద్ జిల్లా కేంద్రంలోని ఆలంపల్లి రోడ్డులో గల జనతా జ్యువలరీ షాపు ప్రక్కన హర్షిత లేడీస్ ఎంపోరియంలో మట్టి వినాయకులు లభ్యమవుతాయని అన్నారు. మా వద్ద 3 ఇంచుల నుండి 3 ఫీట్ల వరకు మట్టి వినాయకులు ఉ ంటాయని అన్నారు. సైజును బట్టి 45 రూపాయల నుండి 3000 రూపాయల వరకు ధర ఉంటుందని పేర్కొన్నారు. మట్టి వినాయకులను వాడడం వలన పర్యావరణాన్ని కాపాడిన వారం అవుతామని, మట్టి వినాయకులు నీటిలో సులభంగా కరిగిపోవడం వలన పర్యావరణంను పరిరక్షించుకోవచ్చని అన్నారు. కొన్ని కెమికల్స్ వాడిన వినాయకులను ఉపయోగించడం వలన పర్యావరణం కలుషితమయ్యే అవకాశాలు మెండుగా ఉన్నాయని అన్నారు. ప్రతి ఒక్కరు పర్యావరణ పరిరక్షణను దృష్టిలో ఉంచుకొని మట్టి వినాయకులనే ఉపయోగించాలని హితువు పలికారు. పర్యావరణ పరిరక్షకులు మట్టి వినాయకులనే ఉపయోగించాలని చెప్పిన సందర్భాలు చాలా ఉన్నాయని ఆయన అన్నారు. ప్రతి ఒక్కరూ మట్టి వినాయకులను ఉపయోగించి పర్యావరణాన్ని కాపాడుకోవాలని అన్నారు.

Printed published and owned by Godishala Somaiah published from # 15-76,Medipally, Ghatkesar,Ranga reddy,Dist,Printed at Sri SehaSai Printers,IDA BalaNagar, Hyderabad,Editor : Godishala Somaiah,email:nhnews24@gmail.com,ph 9912580066,RNI APTEL/2012/45237..